ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 201 | విజయవాడ, జనవరి 22, 1968 సోమవారం | 4 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

Phone: 4257 Grams: "PRESCRIPTION"
దుర్గా డిసెంట్ హౌస్ (రిజిస్టర్డు)
అథరైజ్డ్ డీలర్ — బాష్ వర్సెస్ పేమెంట్సు,
గోపాలపట్టి రోడ్ :: విజయవాడ-2
అన్ని రకముల లాటరీ, ట్రాక్టర్లు, లాటరీ టికెట్లు పంపుటకు వారి కాంట్రాక్టర్. అమ్మకపు అత్యుత్తమగా వున్న పాత బాష్ వర్సెస్ రకంటి మన్ అమ్మకపు యంత్రములపై అనుభవజ్ఞులగు వారిచే పరీక్షలో తెలుసుకోనుము. మా వద్ద మైక్రోఫోన్ లిమిటెంట్సు రెడీమేడ్ బాడ్యాలు, నాబ్సు, స్విచ్చర్ లిమిటెంట్సు వగైరా మైక్రో కంపెనీ రేటులకు లభించును. మా వద్ద లాటరీకు ట్రాక్టర్లు ఉపయోగించే మైక్రోలిమిటెంట్సు రెడీమేడ్ బాడ్యాలు నాబ్సు, వగైరా మైక్రోకంపెనీవారి రేటులకే అమ్మబడును.
NAVIN.

ఇండియా, యుగోస్లావియాల మధ్య మరింతగా సహకారం

ప్రధాని ఇందిరాగాంధితో ప్రెసిడెంట్ టిటో చర్చించగలరట

పశ్చిమ ఆసియా, ఇండో-పాక్ సంబంధాలు కూడా ప్రస్తావనకు రావచ్చునని అభిజ్ఞవర్గాల భావన

న్యూఢిల్లీ, జనవరి 21—

ప్రెసిడెంట్ టిటో ఈ వారంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో జరపనున్న చర్చలు రెండు దేశాల మధ్య సహకారం పెంపుదలకు, ప్రపంచశాంతి సుస్థిరతకు దోహదకారి కాగలవని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

యుగోస్లావియా ప్రెసిడెంటు టిటో, ఆయన భార్య మదామ్ జోవంకా టిటోలు ఇక్కడకు వచ్చినప్పుడు వారికి మన స్వాగతం లభించగలదు.

ఆసియా, ఆఫ్రికా దేశాల పర్యటనలో భాగంగా ప్రెసిడెంట్ టిటో రేపు ఇక్కడకు వస్తున్నారు.

ఆయన 1954, 1959, 1966 సంవత్సరాలలో ఇండియా సందర్శించారు. ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, ప్రెసిడెంట్ టిటో, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీల త్రైపాక్షిక సమావేశం సందర్భంలో 1966లో ఆయన ఇండియా వచ్చారు.

పరస్పర అవగాహనను పెంపొందించుకొనడం, అంతర్జాతీయరంగంలో సమష్టిగా కృషిచేయడానికి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతోనే ప్రెసిడెంట్ టిటో ఆసియా, ఆఫ్రికా దేశాలలో పర్యటిస్తున్నట్లు యుగోస్లావియా వర్గాలవారు చెప్పారు.

సమకాలీన ప్రపంచంలో అనేక దేశాలు తరచు పరస్పరం సంప్రతించుకొనడం అవసరమని ప్రెసిడెంట్ టిటో భావిస్తున్నారని ఆ వర్గాలవారు తెలియజేశారు.

ప్రెసిడెంట్ టిటో బృందంలో పెర్సియా రిపబ్లిక్ అధ్యక్షుడు ముహమ్మద్ ఖాన్, ప్రధాని కార్యదర్శి లాజియారీ బాబోక్, పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి మార్కో విరెక్, ఆర్థిక శాఖ కార్యదర్శి కాంకోబ్రాంలె ప్రభృతులు వున్నారు.

వీరితోపాటు ప్రముఖ యుగోస్లావియా పత్రికలకు చెందిన 13 మంది జర్నలిస్టులు కూడా ఆ బృందంలో వున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రెసిడెంట్ టిటోలు అంతర్జాతీయ సమస్యలను గురించి, ప్రత్యేకించి వియత్నాం, పశ్చిమ ఆసియాలను గురించి చర్చించగలరని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

ఇజ్రాయెల్ మన్యాదిను గురించడానికి అరబ్ రాజ్యాలు సుముఖతను తెలియజేసి నందువల్ల పశ్చిమ ఆసియా సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడగలదని ఉభయులు విశ్వసిస్తున్నారు.

ఉత్తర వియత్నాంపై విమాన దాడులను వెంటనే విరమించడం చేయవలసిందిగా అమెరికాను ప్రెసిడెంట్ టిటో, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సంయుక్తంగా విజ్ఞప్తిచేయవచ్చు.

కంబోడియాలో ప్రిన్స్ నరోడమ్ సిహనోక్‌తో తాను జరిపిన చర్చలను గురించి ప్రధాని ఇందిరా గాంధికి, ప్రెసిడెంట్ టిటో వివరించవచ్చునని తెలుస్తున్నది.

వారి చర్చలలో ఇండో-పాకిస్తాన్ సంబంధాలు ప్రస్తావనకు రావడం అనివార్యమని అనుకుంటున్నారు. ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్‌తో టిటో ఈ సమస్యను గురించి చర్చించినందువల్ల తిరిగి ఈసమస్య ఇక్కడ ప్రస్తావనకు రావడం తథ్యమని అనుకుంటున్నారు.

ప్రధాని విల్సన్ నేడే మాస్కో పయనం

లండన్, జనవరి 21—బ్రిటిషు ప్రధాని విల్సన్ రేపు మాస్కో వెళ్ళనున్నారు. వియత్నాం శాంతి సంభాషణలపై సోవియట్ వైఖరిని గురించి తెలుసుకొంటారు.

15 రోజుల తర్వాత ప్రధాని విల్సన్ కాపెన్‌హేగ్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌తో చర్చలు జరుపనున్నారు.

ప్రధాని విల్సన్ మాస్కోలో ప్రధాని కోసిగిన్‌తో మూడు రోజులు చర్చలు జరుపుతారు.

విల్సన్ 1966 జూలైలో ఒకసారి మాస్కో వెళ్ళారు.

విమాన విధ్వంసక రాకెట్

రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌లో ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 21— ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం పెరేడ్‌లో పాల్గొనే విమాన దళ బృందం విమాన విధ్వంసక రాకెట్‌ను ప్రదర్శించుతుంది. ఈ రాకెట్‌ను ట్రైలర్‌లో ఉంచి ప్రదర్శిస్తారు.

విమానదళ సిబ్బంది పెరేడ్‌లో పాల్గొనేందుకు పెనుక ఉంటుంది. విమానదళ సిబ్బంది ఈ తరహా నాటి విమానాన్ని కూడా ప్రదర్శించుతుంది.

మన విమాన దళానికి విమాన విధ్వంసక రాకెట్లను సమకూర్చిన బాబీని ప్రజలకు ప్రదర్శించడం ఇదే ప్రథమం.

ఇంకా ఈ పెరేడ్‌లో బరువు మోయగలిగిన వెయ్యి పౌండ్ల బాంబులు రాకెట్లు శత్రు స్థావరాలు మందుగుండు సామగ్రి ఇతర రికార్డు పైనిక సామగ్రి ప్రదర్శించబడుతుంది.

న్యూఢిల్లీలో జనవరి 24వ తేదీ నుంచి అయిదు రోజుల పాటు ఆసియా మొదటి ట్రేడ్ యూనియన్ అర్థిక మహాసభలు జరుగుతుంది.

లోకంతీరు

"ఢిల్లీ మొక్కలు నాసిగా వున్నాయని విచారించకు. ఒక మాటు రోదసి చుట్టూతిప్పి తీసుకొచ్చావంటే బ్రహ్మాండంగా పెరుగుతాయి."

"ముఖ్యమంత్రి ఆరోపణలకు ఎట్టి ఆధారాలు లేవు"

శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా స్పష్టీకరణ

అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయిన ఫ్రంట్ కాంగ్రెసు పార్టీపై అభాండాలు వేస్తున్నదని వివరణ

పాట్నా, జనవరి 21—

ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలద్రోయజూచుచున్న నైరాశ్యంతో కాంగ్రెసు పార్టి కిరాయి గూండాల సహాయంతో ఫ్రంట్ సభ్యులను భయపెటడానికి యత్నిస్తున్నటు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా చేసిన ప్రకటనకు ఎట్టి ఆధారాలు లేవని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా ఖండించారు.

అసెంబ్లీ భవనం వద్ద కొన్ని వందల మంది వ్యక్తులతో మొన్న జరిగిన సంఘటన అధికారంలో వున్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగపరచడానికి చేస్తున్న ప్రయత్నమని ఆరోపణ అయినదని శ్రీ సిన్హా అన్నారు.

అసెంబ్లీ లాబీలో మొన్న గుండెజబ్బుతో బాధ పడుతున్న శ్రీ జగదేవ ముఖర్జీని ఆస్పత్రికి తీసుకొని వెళుతున్న వారిపై పోలీసులు కాని మంత్రి రామానంద తివారీ దాడిచేశారని శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా అన్నారు.

తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో తన సహచరులు చేస్తున్న పిర్గు చేయు ప్రయత్నం కప్పిపుచ్చుకొనడానికి ముఖ్యమంత్రి ప్రతిపక్షం చేశారని ఆయన ఆరోపించారు.

ఇదివరకు ఒక కాంగ్రెసు అగ్ర నాయకుడు సంయుక్త పోలీసు పార్టీ ఎం. ఎల్. ఎ. శ్రీ రత్నాకర్ రాయ్‌కు 20వేల రూపాయలు ఇండమివ్వ చూపినట్టు ముఖ్యమంత్రి చేసిన మరొక ఆరోపణను కూడా శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా త్రోసిపుచ్చారు.

ఏరాయ్, దాక్కియాలతోనూ పెద్దవ్యాపారులు డబ్బును ప్రస్తుతప్రభుత్వమే అసియోగించుకొంటున్నదని ఆయన అన్నారు. కాంగ్రెసువైపు వెళ్ళి రావాలంటూ ఎవరికీ లంచం ఇచ్చే ప్రశ్నే లేదని ఆయన స్పష్టం చేశారు.

శాసనసభలో మెజారిటీ ఎవరికి కలదన్న విషయంపై జనవరి 23వ తేదీన నిర్ణయం జరగాలి వున్నదని ఆయన అన్నారు. ఫ్రంట్ నాయకులు ఆ పరీక్షకు సిద్ధంగా వుండాలని శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా చెప్పారు.

పి.సి.సి. అధ్యక్షుని విమర్శ

అసెంబ్లీలోని, లోపలి కొన్ని వందల మంది ప్రజలు ముఖ్యమంత్రి ఉద్యోగి మిశ్రాను ప్రత్యక్షంగా అన్నారు. పార్టీలో వున్నదాన్ని ఉపయోగించి శ్రీ రామానంద తివారీ ప్రజలకు కాంగ్రెసు శ్రీ మిశ్రా అన్నారు ఇక్కడకు చెప్పారు.

ఫ్రంట్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెసు శాసన సభ్యులను భయపెట్టడం కొన్నట్టు ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలన్నీ వ్యాజ్యమైనవి అయిన ప్రకటించారు. పోలీసు ఉద్యోగుల సస్పెన్షన్

అసెంబ్లీ భవనంపై జరిగిన పోలీసు కాల్పులకు ముఖ్యమంత్రి బాధ్యుడు అన్నారు. ఆయన తన పదవికి రాజీనామా చేసి ప్రజల ముందు రావాలని ఆయన సూచించారు.

సహకార వ్యవసాయ సంఘాల పునరుజ్జీవనం

పటిష్టమైన చర్యలు గైకొనడంలో పెక్కు రాష్ట్రాల వైఫల్యం

న్యూఢిల్లీ, జనవరి 21—రెండేళ్ళ క్రితం గాడ్గిల్ కమిటీ సిఫారసుచేసినట్టు దుర్బలంగావున్న సహకార వ్యవసాయ సంఘాల పునరుజ్జీవనానికి పటిష్టమైన చర్యలు గైకొనడంలో పెక్కు రాష్ట్రాలు విఫలమయినట్లు జాతీయ సహకార వ్యవసాయ సమాఖ్య నుండి ఇటీవల జరిపిన అంతనాద్వారా తెలుస్తున్నది.

దేశంలోగల సహకార వ్యవసాయ సంఘాలలో 40 శాతం పునరుజ్జీవన పొందగిన స్థితిలో వున్నట్టు అంతనా వెల్లడయింది.

తమ పునరుజ్జీవన కార్యక్రమాలను సంఘటనపరంగా రాష్ట్రాలకు పంపిన మీదటనే, ఇంతవరకు అస్సాం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూరు, ఉత్తర ప్రదేశ్, ఈ అయిదు రాష్ట్రాల నుండి మాత్రమే సమాధానం అందినవి.

బెంగాల్ స్పీకర్ దృఢవైఖరి

ఘోష్ మంత్రివర్గం పట్ల రూలింగ్‌ను ఉపసంహరించుకొనబోరట

కలకత్తా, జనవరి 21—పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ మామూలుగా సభ చేయాలంటే తాను అడిగినట్టు స్పీకర్ శ్రీ బిజయ్‌బెనర్జీ విన్న ఇక్కడి చెప్పారు.

అయితే అజయ్‌ముఖర్జీ మంత్రివర్గం బర్తరఫ్, దాని తర్వాత ఏర్పడిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించవలసి వుంటుందని అయిన వుపన్యసిస్తూ అన్నారు.

డాక్టర్ పి. సి. ఘోష్ మంత్రివర్గం పట్ల పక్షపాతమేదని తాను ఇచ్చిన రూలింగ్‌ను అత్యున్నత న్యాయస్థానం త్రోసిపుచ్చితే అన్నారు. తాను తన రూలింగ్‌ను ఉపసంహరించుకొనబోనని ఆయన స్పష్టం చేశారు.

స్పీకర్ రూలింగ్‌ను త్రోసిపుచ్చుకలిగినది సుప్రీం కోర్టు న్యాయమేనని ఆయన అన్నారు.

అసెంబ్లీ బడ్జెటు సమావేశం ఏర్పాటును గురించి నేటి నాయకుల వరకు ఎట్టి నిర్ణయం రాలేనని శ్రీ బెనర్జీ చెప్పారు.

అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేయడానికి 10 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలని అసాధారణ పరిస్థితులలో వారంరోజుల నోటీసుతో కూడా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేయవచ్చునని శ్రీ బెనర్జీ చెప్పారు.

శ్రీ వై.బి. చవాన్‌తో శ్రీ అతుల్యఘోష్ చర్చలు

న్యూఢిల్లీ జనవరి 21—పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్యఘోష్ విన్న హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకొన్నారు.

అయితే అజయ్‌ముఖర్జీ మంత్రివర్గం బర్తరఫ్ తరువాత ఏర్పడిన పరిస్థితి గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

మిశ్రమ మంత్రివర్గం సుస్థిరంగా వున్నదని, ఎట్టి చీలికలకు అవకాశం లేదని శ్రీ చవాన్‌కు శ్రీ ఘోష్ హామీ ఇచ్చారు

బీర్‌భూమ్ జిల్లాలో అల్లర్లు

విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, జనవరి 21— బీర్‌భూమ్ జిలాలో బోలాంపూర్‌లో న్యాయస్థానం ముందు గుమికూడిన విద్యార్థి సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు విన్న లాఠీఛార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించారు.

బస్సు రేట్లపై పన్నుభారాన్ని పురస్కరించుకొని ధర్నా జరిపారు. కంకరకు సంబంధించి విన్న ఆరెస్సు చేసిన అడుగుడు విద్యార్థులను వెంటనే విడుదల చేయవలసిందిగా విద్యార్థులు కోరారు.

అరెస్టయిన విద్యార్థులను విన్న కోర్టు ముందు హాజరుపరచారు.

దుర్గాపూర్‌లో హర్తాళ్

కలకత్తా, జనవరి 21— మొన్న ఇర్కాన్ కార్మిక మంత్రి పదిన్నుడు పోలీసులు మిలిటరీ వ్యవహరించారని ఆరోపిస్తూ, అందుకు నిరసనగా దుర్గాపూర్‌లో విన్న హర్తాళ్ జరిగింది.

పట్టణంలో సరిగ్గా ప్రశాంతంగా వున్నదని, విన్న ఎట్టి సంఘటనలు జరగలేదని అధికారులు తెలియజేశారు.

పార్శ్వమిక సంస్థలలో మారియ సూటికి 60 వంతుల మంది పాల్గొన్నారని. ప్రధాన రోడ్డులో బస్సులు మామూలుగా తిరిగినవని. కొన్ని దుకాణాలు మాత్రం తెరవలేదని కార్మిక మంత్రి శ్రీ గంగాధర్ ప్రమాణికి తెలియజేశారు.

పోలీసు గస్తీ కొనసాగుతున్నది.

నాగరుసాగర్ డ్యామ్ పై నిర్మించిన రోప్‌వే

రాకపోకలు ప్రారంభం

హైదరాబాద్, విజయపురి, జనవరి 21— నాగార్జున సాగర్ వద్ద కృష్ణానదిపై నిర్మించిన రోప్‌వే విన్నటినుంచి ప్రజల రాకపోకలకు తెరవడం జరుగుతుందని ఆ పథకపు మేనేజింగ్ డైరెక్టర్ తెలియజేస్తున్నారు.

మధ్యప్రదేశ్ రాజకీయాలు

"విధాయక్‌దళ్‌లో ఎట్టి చీలికలు లేవు"

మరి కొంతమంది కాంగ్రెసు సభ్యులు ఫ్రంట్‌లో చేరనున్నట్టు రాజమాత ప్రకటన

భోపాల్, జనవరి 21—

మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్‌దళ్ బలీయంగా వున్నదని, కాంగ్రెసునుంచి చీలి వచ్చినవారికి తిరిగి కాంగ్రెసులో చేరే సంకల్పంలేదని రాజమాత విజయరాజే సింధియా విన్న ఇక్కడ స్పష్టంచేశారు.

కాంగ్రెసు ప్రభుత్వం కంటె సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వం దాగా పనిచేస్తున్నదని, కాంగ్రెసువారు ఎట్టి ప్రమాదం లేదని రాజమాత స్పష్టం చేశారు.

ప్రభుత్వంపై కాంగ్రెసువారు అన్నిరకాల దమనులను ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

పూర్వపు గ్వాలియర్ రాష్ట్రంలో హరిజనులపైన లేదా తెగలపైన అత్యాచారాలు జరుగుతున్నట్టు వచ్చిన ఆరోపణలను ఆమె రాజమాత లేదని ఆమె అన్నారు.

కాంగ్రెసుతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన చేసే లేదని ఆమె చెప్పారు. కేంద్ర మంత్రి శ్రీ చవాన్, పట్టి మెంటు వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్‌లతో తన తర్వాత వ్యక్తిగత పనులపై రాజమాత చర్చించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్‌తో తాను జరిపిన చర్చలను గురించి ప్రస్తావిస్తూ తనను భారతీయ క్రాంతిదళ్‌లో చేరవలసిందిగా అయిన సూచించారని ఆమె తెలియజేశారు.

ఇది చేరు ప్రతిపాదన కాదన్నదికి తన సహచరులతో సంప్రతించకుండా జవాబు ఇవ్వలేనని ఆమె అన్నారు.

మధ్యప్రదేశ్‌లో భారతీయ క్రాంతిదళ్‌కు సంయుక్త విధాయకదళ్‌కు వ్యతిరేకంగా అంతర్గత చర్చలున్నవని, ప్రస్తుతం తాను లేదని రాజమాత చెప్పారు.

హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ రామ్ అనంత్ శాస్త్రి తమపై అత్యాచారాలు జరిగినట్లు కొన్ని సందర్భాలు కలవని ఆమె అన్నారు.

అనంతపై సంయుక్త కార్యక్రమ శాఖ పాలనపై నిర్దిష్టమైన ఆరోపణ చేయనప్పటికీ, ఆయన తన పరిధికి మించి వ్యవహరిస్తున్నట్టు కొన వస్తున్నదని రాజమాత చెప్పారు.

శ్రీ అనంత్ వ్యవహారాలను ముఖ్యమంత్రి పర్యవేక్షించగలరని ఆమె చెప్పారు అనేక ముఖ్యమంత్రి ఒక పార్టీ ఆధ్యక్షులు కలవని ఆమె అన్నారు.

ఈ పద్ధతిగా గ్వాలియర్‌లో పాల్గొన్న సంయుక్త విధాయక్‌దళ్ రేపు పని చూస్తూ ఉండడం రాజమాత అభిప్రాయాలను ముఖ్యమంత్రికి తెలియజేయగలరని అన్నారు.

త్వరలో మరి 18 మంది శాసనసభ్యులు సంయుక్త విధాయక్‌దళ్‌లో చేరగలరని అధ్యక్షుడు విధాయక్‌దళ్ బాబూలాల్ పెర్మాగలదని ఆమె అన్నారు.

తనకు ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ ఫోనులు వస్తున్నవని, వచ్చిన కార్డులను రాజమాత చూపించలేదు.

లావోస్ సరిహద్దులో ఎలక్ట్రానిక్ తెర

దక్షిణ వియత్నాంలోనికి శత్రు ప్రవేశాన్ని అరికట్టడానికి అమెరికాచే ఏర్పాటు

వాషింగ్టన్, జనవరి 21— తమ తరఫ వియత్నాం నుంచి లావోసులోనికి వస్తున్న శత్రువులను అడ్డగించడానికి ఎలక్ట్రానిక్ తెరను అమెరికా ఏర్పాటు చేసినట్టు అధ్యక్షుడు జాన్సన్ ప్రకటించారు. ఇదివరకు ఈ పనిని మానవ సహాయం ద్వారా చేయడం జరిగేదని ఆయన అన్నారు.

అయితే ఉత్తర వియత్నాం సైన్యాన్ని అడ్డగించడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు తప్ప అమెరికన్ అధికారులు తక్కిన వివరాలను తెలియజేయలేదు.

నరిమాన్ జాతీయుల కార్యకలాపాల పరిశీలనలోనికి రాకుండా ఎలక్ట్రానిక్ తెర అమెరికా ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది. అమెరికన్ అధికారులు ఈ ఏర్పాట్లను అత్యంత రహస్యంగా నాగిస్తున్నారు.

పిబ్రవరి 6న సాహిత్య సమ్మేళనం

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21— కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా తమకు కరువుభత్యం చెల్లించాలని ప్రభుత్వం మహాసభ పైనిలిచి ఫిబ్రవరి 6వ తేదీన సాహిత్య సమ్మేళనం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య నిర్ణయించింది.

ఈ సమ్మేళనంలో పాల్గొనే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు తమ సమస్యలపై ఆందోళన చేయరని అయిన అన్నారు. ఇదివరకు ఆందోళన చేసినట్టు ఇప్పుడు చేయడం లేదని అయిన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికి ఇతోధిక ప్రాముఖ్యం

ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన

మద్రాసులో అంతర్జాతీయ వాణిజ్య, పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 21—

ప్రజలకు సమృద్ధిగా ఆహారం అందుబాటులో సేయడానికి వ్యవసాయాభివృద్ధికి ఇతోధిక ప్రాధాన్యమివ్వాలని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉద్ఘాటించారు.

పరిశ్రమల రంగంలో ప్రయోగశాలలో అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు.

పరిశ్రమ అంతర్జాతీయ వాణిజ్యం, పరిశ్రమల ప్రదర్శనను ప్రారంభించేటప్పుడు ఉపన్యసిస్తూ అన్నారు.

ప్రస్తుతం పరిశ్రమ అభివృద్ధి చాలా లోతుగా వున్నదని, అయితే అభివృద్ధిని మరింత పెంచడానికి ఎక్కువ పెట్టుబడులు అవసరమని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వం పారిశ్రామిక రంగాలలో కూడా అధిక మార్పుకు ఏర్పరిచింది. అయితే ఆదిశగా ప్రయత్నాలలో పరిశ్రమలవారు పని చేయవలసిందిగా ఉపరాష్ట్రపతి ప్రోత్సహించారు.

ప్రజలలో పైరోత్సాహం ప్రబలాలని ఆయన అన్నారు.

నేడు ఈ పారంభోత్సవ సభకు ఎదిగి పారిశ్రామిక పెద్దలతో పాటు ఎక్కువగా వ్యాపారులు కూడా. అధికారులు ప్రముఖులు హాజరయ్యారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై అధ్యక్షత వహించారు.

అధిక సూచ్యాన్ని దీపికి యాదమాన్యాన్ని గావి, తాత్కాలికాన్ని గాని, లేదా ప్రదర్శనకు

(మిగతా 10 పేజీలో)

కాస్‌పెరాక్ మృతి

గుండె మార్పిడి శస్త్రచికిత్స పొందిన నాలుగవ వ్యక్తి

పాలో ఆల్టో, (కాలిఫోర్నియా) జనవరి 21— ప్రపంచంలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స పొందిన మైక్ కాస్‌పెరాక్ నేడు మృతి చెందారు.

15 రోజుల కిందట కాస్‌పెరాక్‌కు గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. 54 సంవత్సరాల వయస్కుడగు కాస్‌పెరాక్‌కు ఈ నెల ఆరవ తేదీన 48 సంవత్సరాల వయసు గల శ్రీ గుండెకు శస్త్రచికిత్స చేసి అమర్చడం జరిగింది. భారతీయ కాలమానంప్రకారం నేటి వ్యవహారం 3.13 గంటలకు కాస్‌పెరాక్ మరణించినట్టు స్టాన్‌ఫర్డ్ మెడికల్ సెంటర్ అధికారులు ప్రకటించారు. ప్రేగులలో అంతర్గతంగా రక్తస్రావం సంభవించి మైనందున కాస్‌పెరాక్ మరణించినట్టు మెడికల్ బులిటన్‌లో వివరించడం జరిగింది.

అసియా ట్రేడ్ యూనియన్ అర్థిక సభలు

ఢిల్లీలో 24 నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 21— ఆసియా పసిఫిక్ యూనియన్ అర్థిక సభలు ఈ నెల 24 నుండి ఇక్కడి జరుగుతాయి. ఈ సభలలో కార్మిక నాయకులు తమకు దేశాల అర్థిక పరిస్థితి వివరిస్తారు.

ఆదివారాలు పాటు జరిగే ఈ సభలకు భారత ఉపముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రారంభిస్తారు. అసియా దేశాలు ఎదుర్కొనే అర్థికసమస్యల పరిష్కారంలో కార్మికసంఘాలు, నాయకులు పిల్చుకోవలసి వస్తుందని ఈ సభలలో చర్చిస్తారు.

అజ్ఞాత నాగ నాయకుల చైనా యాత్ర

కోహిమా, జనవరి 21— నాగ నేషనల్ అర్మీ అని చెప్పుకుంటున్న వైన్యాలు ఎర్పాటికాని అయిన "ఆర్మీ" మీద అంగీకారం. ఆదివారం నాగజాతీయుల మాజీ నేతలు కొన్నిరోజుల క్రితం చైనా వెళ్ళడానికి వచ్చిన ప్రయత్నాలు ఆగాలంటే ప్రతిపక్షాలకు వచ్చిన ఫ్లైట్‌ద్వారా తెలుస్తున్నది.

జనవరి ఆరంగాను దిల్లీలో వివరి వారంలో ఢిల్లీలో జనవరిన్నుడు అధికార వర్గాలవారు తెలియజేశారు.

నాగా నాయకులు చైనా యాత్ర

కోహిమా, జనవరి 21— నాగ నేషనల్ అర్మీ అని చెప్పుకుంటున్న వైన్యాలు ఎర్పాటికాని అయిన "ఆర్మీ" మీద అంగీకారం. ఆదివారం నాగజాతీయుల మాజీ నేతలు కొన్నిరోజుల క్రితం చైనా వెళ్ళడానికి వచ్చిన ప్రయత్నాలు ఆగాలంటే ప్రతిపక్షాలకు వచ్చిన ఫ్లైట్‌ద్వారా తెలుస్తున్నది.

జనవరి ఆరంగాను దిల్లీలో వివరి వారంలో ఢిల్లీలో జనవరిన్నుడు అధికార వర్గాలవారు తెలియజేశారు.

1968 జనవరి 22 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ పంచమి
పంచమి: మా 1.39 చిత్త: రా 10.02
వర్జ్యం: రా 7.03 నుంచి 8.33 వరకు
దుర్ముహూర్తం: రా 3.16 నుంచి 4.46 వరకు

1968 జనవరి 23 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ అష్టమి
అష్టమి: మా 11.41 స్వాతి: రా 3.28
వర్జ్యం: రా 1.35 నుంచి 3.04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

తూర్పు పాకిస్తాన్

తన దేశంలో తనకు పీకల మీదికి వచ్చి నప్పుడెల్లా ఇండియా బూచిని చూపించి ప్రజలను ఉద్రిక్తులను చేయడం పాకిస్తాన్ ప్రభుత్వానికి అలవాటే. ప్రజల దృష్టిని అంతరంగిక సమస్యల నుంచి మళ్లించడానికి కాశ్మీర్ వివాదాన్ని ఇరవై ఏళ్లుగా అది వాడుకుంటున్నది. రెండు మూడు సార్లు ఇండియాతో నైతికంగా తలపడింది కూడా.

ఇప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వానికి మరొక గడ్డు సమస్య ఎదురైంది. తూర్పు పాకిస్తాన్ దానికి మింగలేనిది, కక్కలేనిది వచ్చి వెలక్కాయ వలె గొంతుకకు అడ్డుపడింది. అయూబ్ ప్రభుత్వం ఈనాడు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇదే.

తూర్పు పాకిస్తాన్ ప్రజలకు, పశ్చిమ పాకిస్తాన్ ప్రజలకు మతరీత్యా తప్పితే మరెట్టి పోలికలేదు. వారి భాష వేరు. వీరి భాష వేరు. వారి సంస్కృతి వేరు. వీరి సంస్కృతి వేరు. ఆర్థికంగా వారి ప్రయోజనాలు వేరు. వీరి ప్రయోజనాలు వేరు.

ఇది ఇలా వుండగా, పాకిస్తాన్ అధినేతలు తమపట్ల పక్షపాతాన్ని ప్రేమేను మాత్రమే చూపుతున్నారన్న అసంతృప్తి సయితం తూర్పు పాకిస్తాన్ ప్రజలలో నానాటికి హెచ్చుతున్నది. కేంద్ర ప్రభుత్వ స్థానం పశ్చిమ పాకిస్తాన్‌లో వుండడంవల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులలో ప్రేమ, సైన్యంలో నేమో పశ్చిమ పాకిస్తానీలదే ప్రాబల్యం. సంఖ్యలో తాము అధికులైనా ఉద్యోగాలు మొదలైన వాటిలో తమకు రావలసిన వాటా రావడంలేదని తూర్పుపాకిస్తానీల ఫిర్యాదు. అంతేగాదు, పశ్చిమవిభాగం పారిశ్రామికాభివృద్ధి పట్ల చూపుతున్న శ్రద్ధలో సగమైనా కేంద్ర ప్రభుత్వం తమ విభాగం పట్ల చూపడం లేదని తూర్పు పాకిస్తానీలు ఆందోళన చెందుతున్నారు.

ఈ కారణాలన్నిటిని పురస్కరించుకొని తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల అసంతృప్తి పెచ్చడమే కాదు, పాకిస్తాన్ నుంచి వేరుపడిపోవాలన్న వాంఛకూడా క్రమంగా బలపడుతున్నది. అటువంటి దేమీ లేదని పాకిస్తాన్ ప్రభుత్వం బుకాయిస్తున్నప్పటికి ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు, తూర్పు పాకిస్తాన్ పత్రికలలో వ్రాతలు అటి వాంఛ బలంగా వున్నదనే భావాన్ని బలపరుస్తున్నాయి.

ఈ నెల మొదటి వారంలో తూర్పు పాకిస్తాన్ వేర్పాటుకు కుట్ర చేశారన్న ఆరోపణపై పాకిస్తాన్ ప్రభుత్వం 28 మంది సైనికాధికారులను, మరెందరో ప్రతిపక్ష నాయకులను, వందలాది పౌరులను అరెస్టుచేసింది. ఈ కుట్రతో ఇండియాకు కూడా సంబంధంకలదన్న ఆరోపణపై భారతీయ దౌత్యోద్యోగి నొకరిని పాక్ ప్రభుత్వం ఢాకానుంచి బహిష్కరించింది కూడా.

తూర్పు పాకిస్తాన్‌లో వేర్పాటు ఉద్యమానికి, ఇండియాకు ముడిపెట్టడం ప్రజలను మభ్యపరచడానికి తప్ప మరేమీ కాదు. నిజానికి దాదాపు అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాక్ ప్రభుత్వం తన సైన్యాన్ని భారీ ఎత్తున సమీకరించిందని కూడా తెలుస్తున్నది. ఇండియానుంచి ఏదో ప్రమాదం ముంచుకు రాబోతుందన్న భయాన్ని ప్రజలలో కల్పించి, తన పరిస్థితిని గట్టెక్కించుకోవాలని పాక్ ప్రభుత్వం ఆశ.

ఏమిచేసినా తూర్పు పాకిస్తాన్‌లో పెచ్చుపెరిగిన అసంతృప్తి సమసిపోవడానికి బదులు పెరుగుతుందని చెప్పవచ్చు. అయితే, దీనితో ఇండియాకు ఎటి సంబంధం లేదు. వుండబర్చ్చరి లేదు. అది పాకిస్తాన్ ఆంతరంగిక సమస్య. దాన్ని పాకిస్తాన్ సాకుగా చేసుకుని తనకు చిక్కు ఇబ్బందులను కల్పించ జూచినా ప్రతిఘటించడం పరికి ఇండియా కర్తవ్యం.

ఉగాది సందర్భంలో పోరాటం విరమణ

12 గంటలు మాత్రమే అమలుజరపాలని దక్షిణ వియత్నాం ప్రభుత్వం నిర్ణయం

సైగాన్, జనవరి 21— వియత్నాం ఉగాది సందర్భంలో కేవలం 12 గంటలు మాత్రమే ప్రభుత్వం నేడు పేర్కొన్నది.

ఈ విషయాన్ని దక్షిణ వియత్నాం ఏజెన్సీ తెలియజేసింది.

ఉగాది సందర్భంలో 48 గంటల పాటు యుద్ధ విరమణను అమలుజరిపాలని ఇంతకు ముందు ప్రతిపాదించబడింది. అయితే దక్షిణ వియత్నాం ఇప్పుడు చేసిన ప్రకటన ప్రకారం ఈ యుద్ధ విరమణ జనవరి 27వ తేదీ సాయంత్రం అరు గంటలు నుంచి 30వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు అమలులో వుంటుంది.

వియత్నాం వార్తాసంస్థల సంపాదకుల విందు ప్రెసిడెంట్ గియెన్ వాన్ థియూ ప్రసంగిస్తూ వియత్నాం ఉగాది సందర్భంలో 48 గంటల యుద్ధవిరమణను ప్రభుత్వం స్వాతంత్ర్యాయంగా అంగీకరించినదని అయితే ఈ విషయాన్ని దక్షిణ వియత్నాం తన మిత్ర రాజ్యాలతో సంప్రతింపుల ద్వారా నిర్ధారించవలసి వున్నదని అయన అన్నారు.

ఉగాది సందర్భంలో వారం రోజుల పాటు యుద్ధ విరమణను అమలుజరిపాలని గెరిల్లాలు ప్రకటించారు.

దక్షిణ వియత్నాం మెరైన్ స్థావరాలపై దాడి

దాదాపు 600 మంది వియత్కాంగ్ గెరిల్లాలు చెనాల్ తయారైన పైప్స్‌తో నున్న ఇక్కడి దక్షిణ వియత్నాం మెరైన్స్ స్థావరాలపై దాడులు జరిపారు.

పిదు దక్షిణ వియత్నాం మెరైన్స్ కేంద్రాలలో అగ్నిపర్వతాలను ధ్వంసం చేశారు.

మెకాంగ్ డెల్టాలో దక్షిణ వియత్నాం మెరైన్ స్థావరాలపై దాదాపు 2600 మంది వియత్కాంగ్ గెరిల్లాలు దాడిచేశారు. ఈ సందర్భంలో ఉభయ పక్షాలకు సమారంగా నష్టాలు వాటిల్లినట్లు తెలుస్తున్నది.

దక్షిణ వియత్నాంలోని కాయిలేవద్ద ఈ పోరాటం జరిగింది.

హెలికాప్టరు కూలి 41 మంది మృతి

దుబాథియన్ రాష్ట్రంలో వ్యాత వాంతాలలో ఒక హెలికాప్టరు కూలి అందులో వున్న 41 మంది అమెరికన్లు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటించాడు.

ఈ ప్రమాదం రెండు వారాల క్రితం జరిగింది.

శాంతి చర్చలకు జపాన్ పథకం

టోక్యో, జనవరి 21— వియత్నాంలో శాంతి సాధనకు జపాన్ విదేశాంగ మంత్రి టకేహికో మికి రూపొందించిన పథకాన్ని బోలివియా అధ్యక్షుడు బారియెంటోస్ కు, విదేశాంగమంత్రి అండ్రీ గ్రోమికోకు అందజేయగలనని ప్రస్తుతం జపాన్‌లో పర్యటిస్తున్న బోలివియా ఉప అధ్యక్షుడు ఒకోలాయో బైరికోవ్ చెప్పినట్లు రేడియో జపాన్ దీని వార్తకథనం నిన్న వెల్లడించినది.

అమెరికా విమాన దాడులను నిలిపివేస్తే హనోయి శాంతి చర్చలకు అంగీకరించగల దని రేడియో హనోయి నిన్నటి ప్రసారం కూడా అందుకు అనుగుణంగా వ్యవహరించేటట్లు జపాన్ కృషి చేయగల దని టోకియోకి చెప్పినట్లు ఆ వార్తకథనం తెలియజేశాయి.

అయితే మికి ప్రతిపాదనను బైరికోవ్ తిరస్కరించినట్లు మరొక వార్త అసాహి షింబున్ తెలియజేసింది.

దానికి అధికారికత్వం లేదు వ్యాఖ్యానం వెలువడలేదు.

పోరును నిలిపివేయాలి"

అమెరికాకు టిటో విజ్ఞప్తి

నాన్‌పెన్, జనవరి 21— వియత్నాంలో అమెరికా చేపట్టిన బాంబుదాడులను నిలిపివేయడాన్ని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో కోరినట్లు వార్త.

ఇక్కడి అధికారులు ప్రకటించిన ప్రకారం ఉత్తర వియత్నాంలో పర్యటిస్తున్న అగ్ర యూగోస్లావ్ పర్యటకుడు అయిన అయన అధ్యక్షుడు చెప్పినట్లు తెలియజేశారు.

రావూరు ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ ఆనం సంజీవరెడ్డి ఏకగ్రీవంగా నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 21— రావూరు శాసనసభ్యుడు గడిచిన ఉపఎన్నికకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం శ్రీ ఆనం సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా అభ్యర్థిగా ఎన్నిక చేసింది.

ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెసు నాయకులను కలుసుకొన్న శ్రీ ఆనం సంజీవరెడ్డి గత రాత్రి హైదరాబాదు నుంచి ఇక్కడికి వచ్చారు.

అయన ఒక వారం రోజులలో తన నామినేషన్ దాఖలు చేస్తారు. ఇంతవరకు ఎవరూ ఒక్క నామినేషను దాఖలు చేయలేదు.

బస్సు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

కొల్లాపూర్, జనవరి 21— ఇక్కడికి సుమారు 15 మైళ్ళలో జడుకాల గ్రామంలో ఉన్న అతి వేగంతో వెళుతున్న బస్సు బోల్తా పడ్డ బస్సు కింపకి ఇద్దరు వ్యక్తులు [illegible] తెలియవచ్చింది.

అస్సాం సరిహద్దులలో పాక్ యుద్ధ సన్నాహాలు

కచార్, గారో కొండలకు ఆభిముఖంగా బంకర్లు నిర్మిస్తున్నట్లు షిల్లాంగ్ వార్త

షిల్లాంగ్, జనవరి 21— అస్సాంలోని కచార్, గారో కొండల జిల్లాల సరిహద్దుల పొడవునా తూర్పు పాకిస్తాన్ అధికారులు ఇటీవల బంకర్లను నిర్మించినట్లు, కందకాలు త్రవ్వినట్లు ఇక్కడకు అధికార రీత్యా వర్తమానం చేరింది.

ఈ రెండు రంగాలలోను ఇటీవల పాకిస్తాన్ సేనల సమీకరణజరిగినట్లు కూడా వార్తలు అందినవి.

సరిహద్దు పొడవునా పదిమైళ్ళ వరకు పౌరులను ఖాళీచేసినట్లు, అక్కడి పాకిస్తానీ రైఫిల్స్ దళాలను సమీకరించినట్లు తెలుస్తున్నది.

గోల్పారా జిల్లాకు ఆభిముఖంగా ఈ ప్రాంతంలో పాకలు వేశారు.

ఇది ఇలావుండగా గత మూడు వంతత్సరాలలోను తుపానులవల్ల దాదాపు గురి అయిన వేలాది ప్రజలకు పాకిస్తాన్ ప్రభుత్వం విస్మృతి పైభరి అవలంబిస్తున్నదని తూర్పు పాకిస్తాన్ ప్రముఖ దినపత్రిక "సంవాద్" తెలియజేసింది.

ఈ తుపానులలో దాదాపు 20 వేల మంది మరణించారని, 50 కోట్ల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగినదని ఆ పత్రిక వెల్లడించింది.

వారికి ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు నామమాత్రంగా వున్నవని కూడా ఆ పత్రిక పెల్లడించింది. ప్రజల పక్షే మాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఎత్తిచూపకపోవడం లేదని ఆ పత్రిక పేర్కొన్నది.

నేపాల్‌కు విక్టోరియా గొట్టెలు

న్యూఢిల్లీ, జనవరి 21— నేపాల్‌కు 36 మైలురాళ్ల గొట్టెలను ఇవ్వడానికి విక్టోరియా గొట్టెల కొనుగోలు తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ గొర్రెల కొనుగోలు పేరు లేనివిన్న.

విక్టోరియా నుంచి 33 పోర్టర్ గొట్టెలు పేపాల్‌కు, 42 పోర్టడిజర్ గొట్టెలు విహారానికి చేరాయి. [illegible] వివి [illegible] తెలియవచ్చింది.

దేశంలో మరొక రాజకీయపక్షం

భారతీయ లోక్‌దళ్ పేరుతో ఏర్పాటుకు కబీర్ సన్నాహాలు

కలకత్తా, జనవరి 21— భారతీయ లోక్ దళ్‌ను ఏర్పాటుచేసే విషయం వచ్చే ఫిబ్రవరిలో అఖిల భారత పదవుకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రొఫెసర్ హుమాయున్ కబీర్ విన్న ఇక్కడ చెప్పారు.

ఈ నెలాఖరులో అరబ్ రిపబ్లిక్‌లో ఉప న్యాయాధివక్తలకు వెడుతున్నట్లు అయన అన్నారు.

తాను ఆరబ్ రిపబ్లిక్ నుంచి ఫిబ్రవరి రెండవ వారంలో తిరిగి రాగలనని, వచ్చిన వెంటనే భారతీయ పార్టీ ఏర్పాటు పనిని ఏర్పాటుచేయగలనని ప్రొఫెసర్ కబీర్ వెల్లడించారు.

పాలస్తీనా విమోచన ఉద్యమానికి ఒకే సైనిక నాయకత్వం

కయిరో సమావేశం నిర్ణయం

కయిరో, జనవరి 21— పాలస్తీనా విమోచన సంఘాల సమావేశం నిన్న ఒకే సైనిక నాయకత్వం కింద గెరిల్లా కార్యకలాపాలను సమన్వయం చేసి, ఇజ్రాయెల్‌లో గెరిల్లా చర్యలను తీవ్రతరం చేయడానికి నిర్ణయించింది.

ప్రస్తుతం విమోచనోద్యమాలను నిర్వహిస్తున్న ఎనిమిది సంఘాలను మూడు సంఘాలుగా వర్గీకరం చేయడానికి నిర్ణయించినట్లు పాలస్తీనా విమోచన సంఘం మార్గదర్శకత్వం కిందకు తీసుకొనిరానున్నట్లు కయిరో సమావేశం ప్రకటించి చెప్పింది.

రాజకీయాలలోగాని, ఆర్థిక విధానాలలోగాని తమకు వ్యత్యాసాలు లేవని, తమ తుపాకులపైనే తమకు విశ్వాసం కలదని, తమ మాతృభూమిని సాధించడానికి కొనసాగించే సశస్త్ర పోరాటానికి కృతనిశ్చయులమై వున్నామని అయన ఉద్ఘాటించారు.

కయిరో సభ సూచనలు

పాలస్తీనా విమోచన సాయుధ పోరాటం ద్వారానే సమస్యకు పరిష్కారం కనుగొనగలమని పాలస్తీనా ప్రజల ప్రగాఢ విశ్వాసాన్ని సభ పునరుద్ఘాటించింది.

పాలస్తీనా విమోచనోద్యమంపై అనుసరించిన మార్గదర్శకత్వాన్ని బలపరచడానికి, దాని పరిధిని విస్తరించడానికి ఇజ్రాయెల్ ఆక్రమణలో వున్న ప్రదేశాలలో విప్లవ సంఘటనలు జరిగేటట్లు చూడవలసిందిగా సభ సూచించింది.

ఇజ్రాయెల్‌కు అరబ్ యోధుల పిలుపును అరికట్టాలని ఉత్తర ఆఫ్రికా అరబ్ రాజ్యాలను సభ పట్టుపట్టింది.

కొత్తగా ఏర్పడిన సైనిక నాయకత్వంలో పనిచేయాలని పాలస్తీనా విమోచన సైన్యాన్ని సభ కోరింది.

పాలస్తీనా విమోచన సైన్యం కయిరో సమావేశాన్ని పరోక్షంగా పరిశీలించింది.

కయిరో సమావేశం పాలస్తీనా ప్రజలలో అధిక సంఖ్యాకులను ప్రాతిధ్యం వహిస్తున్నట్లు ఇక్కడి అధికార ప్రకటన వెలువడింది.

ఇకేఫ్ వాణిజ్య ఉప సంఘం సమావేశం

బాంకాక్, జనవరి 21— థాయిలాండ్ ఆర్థిక వ్యవహారాల మంత్రి దొంగ హాంగ్ దిరేక్ ఇకేఫ్ వాణిజ్య ఉప సంఘం పదకొండవ సమావేశాన్ని ఇక్కడ ప్రారంభించారు. దీనికి 31 అసియా, అసియేతర దేశాల ప్రతినిధులు సమితి సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.

"మిశ్రమ ప్రభుత్వం మనజాలదు"

బెంగాల్ మాజీ మంత్రి శ్రీ జహాంగీర్ కబీర్ ప్రకటన

కలకత్తా, జనవరి 21— పశ్చిమ బంగాల్ కాంగ్రెసు-సంయుక్త ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వం కుప్పకూలిపోయిన తరువాత రాష్ట్రపతి పాలన విధించిన మాజీ మంత్రి శ్రీ జహాంగీర్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ ప్రభుత్వం రాష్ట్రంలో అస్థిర ప్రభుత్వానికి దోహద మిస్తున్నదని అయన అన్నారు.

ఇటీవలనే కొత్త పార్టీని ఏర్పాటుచేసిన శ్రీ జహాంగీర్ కబీర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గత రెండు రోజులలో "మరింత ఇబ్బంది" చెస్తున్నదని అభిప్రాయపడ్డారు.

"రాష్ట్రపతి పాలనలోగాని తగిన వ్యక్తి కాదు. అయిన చర్యలవలనే ఇట్టి పరిస్థితి నేలకు ఉత్పన్నమైనది" శ్రీ కబీర్ అన్నారు.

శ్రీ అశోక్ ఘోష్ ప్రకటన

పశ్చిమబంగాల్ రాష్ట్ర ప్రభుత్వంలో తిరిగి చేరడం కలవడానికి యునైటెడ్ ఫ్రంట్‌లోని "నాన్-లెఫ్టు" పార్టీల సిద్ధాంత అంగీకరించినట్లు తెలుగుదేశం కాంగ్రెసు నాయకుడు శ్రీ అశోక్ ఘోష్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

తాము ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుచేయగల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అయన చెప్పారు. తనను 31 మంది కాంగ్రెసు, పి.డి.ఎస్, సభ్యులు బలపరుస్తున్నట్లు అయన ఇటీవల ప్రకటించారు.

అయితే, తనను బలపరుస్తున్న కొనసాగ సభ్యుల పేర్లను వెల్లడించడానికి శ్రీ ఘోష్ నిరాకరించారు.

యునైటెడ్ ఫ్రంట్‌లోని అతివాద మితవాద కమ్యూనిస్టులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెసు పార్టీ తామపక్షంలోనూ అయన పేర్కొన్నారు.

తనను బలపరుస్తున్న కొనసాగ సభ్యుల పేర్లను వెల్లడించడానికి శ్రీ అశోక్ ఘోష్ తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరం ఎన్నికలు జరిగే అవకాశాలేవి శ్రీ ఘోష్ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ పి.సి.సి. అధ్యక్షపదవి

శ్రీ నిజలింగప్ప సూచనపట్ల పి. సి. సుందర్ హర్షం

కలకత్తా, జనవరి 21— మంత్రి పదవి తీసుకోవాలని మరి అయన నిలబడవలసి వస్తే, అది శాసనసభకూడా కొనసాగించడానికి కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అంగీకరించడంపట్ల ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సుందరం హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడిగా, ఆర్థిక మంత్రిగా తన బాధ్యతలు నిర్వహించడానికి తాను శక్తులా కృషి చేయగలనని అయన అన్నారు.

ఇక కాంగ్రెసు పరిస్థితి, మధ్యంతర ప్రభుత్వానికి మధ్య సహకారం పరస్పరం సంప్రదింపులను నెరపడానికి దోహదపడగలదని శ్రీ సుందర్ చెప్పారు.

26 వ తేదీన కలకత్తాలో బహిరంగ సభకు అనుమతి నిరాకరణ

కలకత్తా, జనవరి 21— జనవరి 26 వ తేదీన పెరేడ్ గ్రౌండ్‌లో బహిరంగసభ జరపడానికి యునైటెడ్ ఫ్రంట్‌కు కలకత్తా పోలీసు కమిషనరు అనుమతి ఇవ్వలేదు.

అదేరోజున రిపబ్లిక్ దినోత్సవ కాంగ్రెసు పార్టీకి కూడా అయన అనుమతి నిరాకరించారు.

రిపబ్లిక్ దినోత్సవాలు జరుపుకొనడానికి వీలుగా 26 వ తేదీ ఉదయం నుంచి మధ్యాహ్నంవరకు 144 వ సెక్షన్ అమలు చేయవలసిందిగా ప్రభుత్వం నిర్ణయించిన్దా అని ఈ పక్షాలు పోలీసుకమిషనరు అనుమతి నిరాకరించారు.

కలకత్తా భ్రాంతిం ఎయిర్ ఇండియా ఉద్యోగుల సంఘం

కలకత్తా, జనవరి 21— కలకత్తా [illegible] ఎయిర్ ఇండియా ఉద్యోగుల [illegible] ఉద్యోగులు అనుకూల, ఎనిమిదిమంది మరణించారు.

నాగపూర్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో గలభా

అల్లరికారణంగా ఉత్సవానికి అంతరాయం

నాగపూర్, జనవరి 21— నాగపూర్ యూనివర్శిటీ స్నాతకోత్సవాన్ని సభాప్రాంతంలో కొందరు విద్యార్థుల అక్రమ చర్యల పరిణామంగా నిన్న సాయంత్రం త్వరితంగా ముగించివేసి వెళ్ళింది.

స్నాతకోత్సవం కార్యక్రమం కేవలం 45 నిమిషాలు మాత్రం కొనసాగింది.

స్నాతకోత్సవ సమావేశం ప్రారంభమైన వెంటనే నాగపూర్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలరు డాక్టర్ భవానీశంకర్ నియోగి స్వాగతోపన్యాసాన్ని మానుకొని, కేవలం విద్యార్థుల విజయాన్ని, సందేశాన్ని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వేదికపైకి ప్రవేశించడంలో ఈ అల్లరి ప్రారంభమైనది. కొందరు విద్యార్థులు బిగ్గరగా కేకలు వేస్తూ గొలబేశారు.

ఇలా జరుగుతున్నా, వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వి. వి. కోట్నీ దీక్షితుల ప్రసంగం ప్రారంభించారు. ఎం. ఎ. దీక్షిత ప్రసంగం ప్రారంభమైనప్పుడు కొందరు విద్యార్థులు కుర్చీలను ఎత్తి అవి పైపులా గిరవాటు వేశారు.

ఈ అల్లరి ఆగిపోగలదని డాక్టర్ కోట్నీ దీక్షితులు కొంతసేపు నిరీక్షించారు. అది ఆగకపోవడంతో వారు తమ ప్రసంగాన్ని ముగించివేశారు.

ఆయన మిగిలిన దీక్షితులను "మూడు మ్యాడి"గా ఇస్తున్నట్లు ప్రకటించారు.

విద్యార్థులకు బహుమతులు, పతకాలు వంపిణీకోసం ఉత్సవాన్ని ప్రత్యేక ఉత్సవ సభగా ఏర్పాటుచేయడం జరుగుతుందని అయన చెప్పారు.

ఈ గల్లంతుకు కారణం పృష్ఠంగా తెలియదు. అల్లరి జరిగిన వోట్ జాబితాన్ని కొందరు విద్యార్థులు బహిర్గతపరిచి సంతృప్తికరమైన సమాధానాలు చెప్పలేదని తర్వాత చెప్పారు.

దీక్షితులను విద్యార్థులు సంప్రదించడం జరుగుతుందని యూనివర్శిటీ రిజిస్ట్రార్ సిన్హా తెలియజేశారు.

సేకరణ తెలియజేయడంతో నిరసించడంలేదని 88 కోట్ల ఇర్కా హైదరాబాదు ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకు ఏప్రిల్ 17వ తేదీన లంచ నంగా శంకుస్థాపన జరగనున్నట్లు తెలుపబడింది. [illegible] వార్త.

జ్ఞానయోగం ద్వారా ప్రపంచ శాంతి సాధన

ఓ ఛాంట్‌కు మహర్షి మహేశ్ యోగి వివరణ

ఐక్యరాజ్యసమితి, జనవరి 21— జ్ఞానయోగం ద్వారా ప్రపంచ శాంతి సాధ్యమనే మహర్షి మహేశ్ యోగి (ఋషికేశం) ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊతంటను విస్తృత కలుసుకొని, గంటసేపు అయినతో సంభాషణలు జరిపారు.

మహోత్కృష్టమైన జ్ఞానయోగ సాధనను గురించి తాను ఊ ఛాంట్‌కు వివరించినట్లు మహర్షి తర్వాత విలేకరి ప్రతినిధులతో చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రపంచ శాంతి నెలకొనగలదని కూడా అయిన పేర్కొన్నారు.

ప్రపంచంలో శాశ్వత శాంతి సాధనకు తాము మార్గాన్ని సుగమం చేశామని, అందుకు అల్పవ్యవధిలోనే ఫలితాన్ని సాధించగలమని తాను భావిస్తున్నానని అయన ఊ ఛాంట్‌తో చర్చల సందర్భంలో వివరించారు.

తన సమావేశాలకు జాన్సన్, విల్లీ బ్రాండ్, మియా వారో తదితరులతో కలిసి మహర్షి స్వల్ప సర్దుబాటుపై ఇక్కడికి వచ్చారు.

యుద్ధం రాగద్వేషాలకు లక్షణమని, అది వ్యక్తి జీవితంలో పేర్కొనిన ఉత్తేజం ప్రభావమని, ఈ ఉత్తేజ మనేవి లలో వుండే భేదాల కారణంగా సంఘర్షణం దని, మనుష్యుల అంతర్గతాల భేదాలకు మూలమని, అభివృద్ధి చెందని మానవత ప్రతిలో దుర్బలత్వం తప్పదని అయిన తెలియజేశారు.

చిన్నకార్ల ఉత్పత్తి ప్రతిపాదనల పరిశీలన

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖ పూర్తిచేసినట్లు వార్త

న్యూఢిల్లీ, జనవరి 21— పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ చిన్నకార్ల ఎత్తకానికి సంబంధించిన పలు ప్రతిపాదనల పరిశీలన పూర్తిచేసినట్లు తెలుస్తున్నది.

గత కొద్ది మాసాలలో అందజేయబడిన ప్రతిపాదనలలో రెండింటిని తుది నిర్ణయానికి మంత్రివర్గానికి నివేదించడం కోసం ఈ మంత్రిత్వ శాఖ ఎన్నుకు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనల ప్రకారం చిన్నకార్లు ఏడి నుంచి 12 వేల రూపాయల ఖర్చు కాగలవట. ఒకప్పుడు దాని ధర అయిదువేల రూపాయలు వుండగలదని చెప్పబడింది. అయితే అప్పటినుంచి పరిభాగాల ధరలు పెరిగిపోయాయి.

చిన్నకార్లను ఉత్పత్తిచేయడానికి, ఆటోమొబైల్ పరికరాల పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ఈ మంత్రిత్వ శాఖ సమగ్ర కార్యక్రమాన్ని ఒక దానిని రూపొందిస్తున్నది. ఈ కార్యక్రమంపై త్వరలో ప్లానింగ్ కమిషనుతో చర్చిస్తారు.

మద్రాసు విద్యార్థులలో చీలికలు

హిందీ వ్యతిరేక ఆందోళన విరమించాలని ఒక వర్గం నిర్ణయం

కోయంబతూర్, జనవరి 21— హిందీ వ్యతిరేక ఆందోళనపై ధర్నా కార్యక్రమాన్ని చర్చించి, నిర్ణయం గైకొనడానికి రాష్ట్రం అంతటినుంచి ఇక్కడ సమావేశమైన తమిళనాడు విద్యార్థి ప్రతినిధులలో చీలికలు ఏర్పడ్డాయి.

సమావేశం ప్రారంభమైన కొద్ది నిమిషాలకు మదురై కళాశాల ప్రతినిధి మరొకరు అడ్డుపడ్డారు. మద్రాసు లా కాలేజి విద్యార్థి కాంగ్రెసు పార్టీ ప్రతినిధి అని, అతనిని సమావేశంలోకి పంపివేశారు.

కొందరు విద్యార్థులు దీనిని వ్యతిరేకించగా, వాగ్వాదం జరిగింది. అంతట మద్రాసు, మదురై, తిరునల్వేలి, తంజావూరు, కన్యాకుమారి, తిరుచి దక్షిణ ఆర్కాట్‌లకు చెందిన విద్యార్థులు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

విద్యార్థుల ప్రయోజనాలను రక్షించని కక్షిదారు ఈ సమావేశంలో అభిప్రాయాన్ని కలగివున్నట్లు వారిలో ఒకరు విలేకరులతో చెప్పారు.

వాకౌట్ చేసిన విద్యార్థులు ఒక ప్రకటనచేస్తూ, విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా, భాషా సమస్యపై నిర్ణయం గైకొనే బాధ్యతను ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకి వదిలి, తాము హిందీ వ్యతిరేక ఆందోళనను విరమించడానికి విస్తృతంచేసినట్లు తెలియజేశారు.

రిపబ్లిక్ దినోత్సవాలకు తెగల నాయకుల రాక

న్యూఢిల్లీ, జనవరి 21— అండమాన్, నికోబార్, లక్షదీవులు, మిజోరాం, అమీన్ దీవులు, లడఖ్, లాహౌల్ స్పితి, మణిపూర్, నాగాలాండ్, ఎన్.ఇ.ఎఫ్.ఎ. త్రిపురలకు చెందిన 23 మంది తెగల నాయకులు ఈ వారంలో రాజధానిలో జరిగే రిపబ్లిక్ దినోత్సవాలను తిలకిస్తారు. ఇక్కడకు ఈ నాయకుల రాక నేటి నుంచి ప్రారంభమవుతుంది.

ఢిల్లీలో వున్న 15 రోజులలో వీరు తెగల నాయకులు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో జరిగే వివిధ ఉత్సవాలను తిలకించనున్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, రక్షణ శాఖ మంత్రి, హోం మంత్రి రిపబ్లిక్ పెరేడ్ నెంట గవర్నర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కంట్రోలర్, మేయర్‌లను కలుసుకుంటారు.

ఈ నాయకులు ఢిల్లీ సమీప పరిసర ప్రాంతాలలోనగల పారిశ్రామిక ప్రాధాన్యగల ప్రాంతాలను ఆగ్రా, ఇదయపూర్, అజ్మీర్‌లను కూడా సందర్శిస్తారు.

జౌళి వస్తువులపై ఎగుమతి సుంకాల తగ్గింపుకు విజ్ఞప్తి

సూరత్, జనవరి 21— పాకిస్తాన్‌తో వాణిజ్యం కొనసాగడానికి జౌళి వస్తువులపై ఎగుమతి సుంకాన్ని తగ్గించాలని జౌళి పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్.డి. సంఘవీ విజ్ఞప్తి చేస్తారు.

జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై సూరత్ చేసిన రెండు రోజుల గోష్ఠి సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సంఘవీ కొంతకాలంగా ఎగుమతి సుంకాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ గడువు 22 మంది అమలుకుంటుంది.

అసోసియేషన్ మరి అధ్యక్షుడు శ్రీ గోయంకా మాట్లాడుతూ గత ఎనిమిదేళ్ళ పరిణామం గత రెండేళ్ళలో జౌళి పరిశ్రమ ముప్పుల మధ్య పడ్డ లాభాలు గడించలేదని అన్నారు.

పెత్తందారు

"హద్దు, పద్దు లేని ఖర్చు"

యు. పి. సంక్షోభం

సమస్యయ సంఘం సభలో గందరగోళం

కొత్త నాయకుని ఎన్నిక సమస్యపై వివిధ పార్టీల మధ్య తీవ్ర భేదాలు

లక్నో, జనవరి 20 — నూతన నాయకుని ఎన్నిక సమస్యపై నేడు ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ సంఘం సమావేశంలో చర్చ సందర్భంలో తీవ్రగందరగోళం జరిగింది.

కడపటి వార్తలు గోడలుగా సమన్వయ సంఘం సమావేశాలు జరుగుతున్నాయి. అయితే నేడు జరిగినంత తీవ్రమైన ఇంతకు పూర్వం ఎప్పుడు గందరగోళం జరగలేదు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులకు, రిపబ్లికన్ పార్టీతో ఏ విధమైన సంబంధం జరిగింది ఒక దశలో వ్యక్తిగత దూషణలకు కూడ దిగజారారు.

కొత్త నాయకుని ఎన్నిక జరగాలని సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రతిపాదించిన పట్టు బట్టాలు అయితే మిగిలిన పార్టీల ప్రతినిధులు ఇందుకు ప్రతికూల్యం వ్యక్తపరచారు. జనవరిలోపల ఇప్పటిగా వుండ

సమస్యను సంతోషం సమావేశం జరిగిన మరివారంలోపు కొత్త నాయకుని ఎన్నిక సమస్యను ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రతిపాదన ప్రస్తావనకు వచ్చినప్పుడు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

కొత్త నాయకుని ఎన్నిక జరిగిన లక్నోలో భారతీయ క్రాంతిదళ్ సంయుక్త విధాయక్ దళ్ నుంచి వైదొలగ వచ్చునని తెలుస్తున్నది.

కొత్త నాయకుని ఎన్నిక సమస్యపై తీర్మానం ప్రతిపాదించడానికి సంయుక్త పోలిసు పార్టీ ప్రతినిధులు ప్రయత్నించగా ఈ సమస్యను సర్వసమ్మతి సమాధానానికి వేసేందాలని మరొక తీర్మానం ప్రతిపాదించబడింది. సభాధ్యక్షులు రెండు తీర్మానాలను అనుమతి నిరాకరించారు.

కొత్తనాయకుని ఎన్నిక సమస్యను గురించి సంయుక్త విధాయక్ దళ్ సమన్వయ సంఘం వచ్చే సోమవారంనాడు పరిశీలిస్తుంది.

బీహార్ పోలీసు మంత్రిపై ఆరోపణ

కాంగ్రెసుకు సభ్యునిచే

పాట్నా, జనవరి 20 — తాను ప్రస్తుతం కోల్పోయిన పదవిని పునఃప్రతిష్ఠ తీసుకోవలసిన సందర్భంలో బీహార్ పోలీసు మంత్రి శ్రీ రామానంద్ తివారీ కారుకు అవరోధం కల్పించ ప్రయత్నించినట్టు తెలుసుకొని ఎంతోబాధ పడ్డానని శాసన సభ్యుడు శ్రీ దశరథ్ ముర్మ నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

తాను విన్నపం సెంట్రల్ హాలుకు వెళ్ళుగుండెలో నెప్పివచ్చిందని తన స్నేహితుడు కారులో అనుమతి తీసుకోవలసి ఆయన తెలిపారు.

తాను కాంగ్రెసు సభ్యుడనని, కాంగ్రెసులోనే వుండగలనని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

తన బంధువుల బీహార్ ముఖ్యమంత్రి సిన్హా విశ్వాసం

పాట్నా, జనవరి 20 — అపెండిసైటిస్‌తో, ప్రజల మధ్య తనకున్న బంధం తనకు బాగా తెలుసునని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా వెల్లడించారు.

అయితే రోజురోజుకు పెరిగిపోతున్న కాంగ్రెసు-లోక్‌దళ్ దినదినాభివృద్ధిలు తనకు విచారాన్ని కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. శాసనసభ్యులను దిదరించి తమ వైపుకు త్రిప్పుకోడానికి జరుగుతున్న ప్రయత్నాలు వెంటనే వాటి పరిమితులు కొనసభలో ప్రజల అగ్రహావేశాలను తాను అవలోకిస్తే శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా అన్నారు.

